# అక్టోబర్ 2న పుట్టపర్తి రెడ్ల ఐక్యత సభ

- పోస్టలు విడుదల చేసిన ఆ సంఘం నాయకులు



రెడ్ల ఐక్యత సభ పోస్టర్లను విడుల చేస్తున్న ఆ సంఘం నాయకులు

**పుట్టపర్తి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :** అక్టోబర్ 2వ తేదిన శ్రీసత్యసాయి జిల్లాకేంద్రం పుట్టపర్తిలో రెడ్ల ఐక్యత సభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం పుట్టపర్తిలోని సాయి అరామం నందు ఆ సంఘం నాయకులతో కలసి సభ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని పేద వెనుకబడిన రెడ్ల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే ఇబిసి పేద రెడ్ల కోసం వారి పిల్లల చదువుల కోసం న్యాయ సహాయం కొసం అవంటి అనేక ఫలాలను ఏపి రెడ్డి సంఘం ద్వారా సాధించడం జరిగిందన్నారు. అక్టోబర్ రెండున జరగబోయే రెడ్ల ఐక్యత సభలో పలు విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి రెడ్డి కులస్తుడు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పుట్టపర్తిలోని హోటల్ టూరిజం సాయి అరామం, ఎమ్మెల్యే కార్యాలయం ఎదురుగా, గణేష్‌సర్కిల్ వద్ద వేదికగా సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్ రెడ్డి, గౌరవాధ్యక్షులు గట్టి రెడ్డి బయపరెడ్డి, జిల్లా అధ్యక్షులు బీడుపల్లి బాబుల్ రెడ్డి, కౌన్సిలర్లు సాయిగీత, నారాయణ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మాధవరెడ్డి, నాయకులు నాగభూషణ రెడ్డి, శివారెడ్డి, రంగారెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, సాయి లీల, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# నాడు నేడు పనుల ద్వారా పాఠశాలల అభివృద్ధి

- 68 లక్షల రూపాయలు పనులకు భూమి పూజ



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచు కవితమ్మ



భూమి పూజ చేస్తున్న సర్పంచు కవితమ్మ, ప్రధానోపాధ్యాయులు

**గుమ్మఘట్ట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** మన బడి-నాడునేడు రెండవ దశలో పనుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నాయని సర్పంచు కవితమ్మ తెలియజేశారు. శుక్రవారం మండల పరిధిలోని జె.వెంకటాంపల్లి గ్రామంలో ఎంపియుపి పాఠశాలలకు మనబడి-నాడునేడు కింద సుమారు 68 లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల అదనపు తరగతి గదుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి శ్రీకారం చుట్టింది. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై శుక్రవారం సమావేశం నిర్వహించి నాడు-నేడు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు రూపురేఖలు మారుస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ వారివారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేలా చూడాలని తెలిపారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి, పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల అభివృద్ధి కోసం జె.వెంకటాంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి స్థలం ఉచితంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పిటిసి వన్నప్ప వైస్ చైర్మన్ శ్రీనివాసులు, ఎంపిటిసి మారెక్క, విద్యా కమిటీ చైర్మన్ తిమ్మారెడ్డి, స్థల దాత శ్రీనివాసరెడ్డి, లక్ష్మిరెడ్డి, భీమారెడ్డి, ప్రధానోపాధ్యాయులు హేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాల సేవలను వినియోగించుకోండి

-వ్యవసాయ సలహా కమిటీ సమావేశంలో వక్తలు



సమావేశంలో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి శశికళ

**ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** రైతులు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో లభించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం కమిటీ అధ్యక్షులు వెంకటేశులు అధ్యక్షతన మండల వ్యవసాయాధికారి శశికళ ఆధ్వర్యంలో శుక్రవారం జరుగగా అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ-పంట నమోదు, పీయం కిసాన్, ఈకేవైసీ, ఎరువుల లభ్యత, పంటల సాగు, పంటలకు వచ్చే చీడపీడలు, పశువులకు వర్తించే బీమా, సంచార వైద్యశాల, చెరువులు, కుంటలు, మత్స్యశాఖకు సంబంధించి అంశాలపై కూలంకుశంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ గురుమూర్తి, ఇరిగేషన్ ఏఈ గురుప్రసాద్, వెటర్నటీ అసిస్టెంట్ పెన్నక్క, మత్స్యశాఖ అధికారి చిరంజీవి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు వన్నూరప్ప, ఎర్రిస్వామిరెడ్డి, ధనుంజయ, లాలుస్వామి, రమేష్, వెంకటేశ్వర్లు, ప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ బి.సుంకన్న, పెన్నహోబిళం ఆలయ కమిటీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, రైతు సంఘం నాయకులు పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి బావంతో సత్యసాయి గిరి ప్రదక్షిణోత్సవం



పుట్టపర్తిలో సాయి భక్తులు నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణోత్సవం

**పుట్టపర్తి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రమైన పుట్టపర్తిలో సత్యసాయి గిరి ప్రదక్షిణోత్సవం శుక్రవారం భక్తిభావంతో పౌర్ణమి వేళ కన్నుల పండువగా సాగింది. సత్యసాయి పల్లకి రథంపై బాబా చిత్రపటాన్ని ఉంచి ఎద్దుల కొండ గిరుల చుట్టూ ప్రదక్షిణ సాగింది. ప్రశాంతి నిలయం గణేష్‌గేట్ మంగిట సాయంత్రం ప్రత్యేక పూజలతో ఉత్సవం ప్రారంబమైంది. ఆశేష భక్తజనం పాల్గొని సత్యసాయి రథం లాగుతూ, ముందుకు సాగారు. డప్పులు, తాళాలు మోగిస్తూ భక్తి గేయాలు ఆలపిస్తూ విద్యాగిరి, సత్యసాయి విద్యాలయాలు, కలెక్టరేట్, గోకులం, ఎనుములపల్లి గణేష్‌సర్కిల్, ప్రశాంతి పెట్రోల్ స్టేషన్, కమ్మవారిపల్లి చింతతోపు, పెద్దబజార్, శివాలయం వీధి, హనుమాన్ సర్కిల్, గోపురం వీది గుండా ప్రశాంతి నిలయం, తూర్పు గేటు వద్దకు ఏడు కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశవిదేశీ సాయి భక్తులు పాల్గొని బాబా కృపకు పాత్రులయ్యారు.

# ప్రభుత్వ అసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం-డ్రైఫ్రూట్స్ కిట్ల పంపిణీ



గర్భిణీస్త్రీలకు పౌష్టికాహారం అందిస్తున్న ఎన్ఆర్ఐ రాజ్‌నారాయణ కుటుంబ సభ్యులు

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 9 ప్రభాత వార్త :** మండల పరిధిలోని ముదిగల్లు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ రాజ్ నారాయణ(అమెరికా) తమ తండ్రి అర్వేటి వెంకటేశులు సంస్మరణార్థం స్థానిక ప్రభుత్వ అసుపత్రి అవరణలో వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీస్త్రీలకు పౌష్టికాహార విందుతోపాటు, డ్రైఫ్రూట్స్ కిట్‌లను అందజేసారు. ఈ కార్యక్రమంలో రక్తదాతల సంస్థ-లయన్స్‌క్లబ్‌ల ప్రతినిదులు తిమ్మారెడ్డి, పగడాల మల్లికార్జున,మాచన్న, వెంకటలక్ష్మయ్య, మేడా నాగభూషణం, ప్రభాకర్,అర్వేటి కుటుంభ సభ్యులు, ప్రభుత్వ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మైలారంపల్లి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం

-వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణీ

**ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పీఏబీఆర్ ముంపు గ్రామమైన మైలారంపల్లిలో శుక్రవారం పి.కౌకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం జరిగింది. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.రంజిత్‌కుమార్ సిబ్బందితో కలిసి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వరద నీటి నిలువలు ఉన్నందున సీజినల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా తదితరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి వివిధ రకాల వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమణ, యంఎల్‌హెచ్‌పీ దివ్య, ఆరోగ్య కార్యకర్తలు రమేష్‌బాబు, రాధిక, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల్లో కాన్పులు సురక్షితం

**ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** ఇంటి వద్ద కాన్పులు సురక్షితం కాదని ఆసుపత్రుల్లోనే సురక్షితమని ఈ విషయాన్ని గర్భవతులు, వారి కుటుంబ సభ్యులు గుర్తుంచుకోవాలని డాక్టర్ హానీఫ్ మహమ్మద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో శుక్రవారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించి గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వివిధఅంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీహెచ్ఓ వి.నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్ శ్రీధర్‌మూర్తి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటివచాలని, నిత్యం పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ఐరన్ పోలిక్ మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలని సూచించారు. ఆయోడిన్ కలిగిన ఉప్పునే వినియోగించాలని, నిర్ధేశించిన రోజుల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా గర్భవతులు దాదాపు 80 మందితోపాటు వారి సహాయకులుకు ఫార్మసిస్టు సరళ ఉచిత భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు స్వర్ణలత, బాబాఫకృద్దీన్, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గాభవాని ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక శ్రీ దుర్గాభవాని ఆలయంలో శ్రీ శుభకృత్ నామ సంవత్సరం భాద్రపద చతుర్ధశి శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించిన అనంతరం గాజుల హారాలతో విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజలు జరుపగా ఆలయ కమిటీ వారికి తీర్థ ప్రసాదాలు అందించింది.

# మాదక ద్రవ్యాల వినియోగంవల్ల ఎన్నో దుష్ఫలితాలు

-సే నో టు డ్రగ్స్ కార్యక్రమంలో ఎస్ఐ టి.పి.వెంకటస్వామి

**ఉరవకొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** మాదక ద్రవ్యాల వినియోగంవల్ల ఎన్నో దుష్ఫలితాలు ఎదుర్కోవడమే కాకుండా చట్టపరంగా శిక్షలకు గురికావాల్సి వస్తుందని ఎస్ఐ టి.పి.వెంకటస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి అధ్యక్షతన సే నో టు డ్రగ్స్-సే ఎస్ టు లైఫ్ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం ద్వారా మనిషి ప్రవర్తనలో అనేక మార్పులు చోటు చేసుకొని విచక్షణ జ్ఞానం కోల్పోయి అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, అధ్యాపకులు డా॥కె.హనుమంతరెడ్డి, డా॥పి.రమేష్‌బాబు, బి.శివప్రసాద్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మండల బలిజ నూతన కమిటీ



**బెళుగుప్ప, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** స్థానిక వినాయక దేవాలయంలో శుక్రవారం మండల బలిజ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల బలిజ సంఘం అధ్యక్షులుగా పద్మ ఎర్రిస్వామి, ఉపాధ్యక్షులులుగా గాజుల నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా గానుక అంజనేయులు, సహాయ కార్యదర్శిగా అంజిత్, కోశాధికారిగా పద్మ గోవిందరాజులులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను దుశ్శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పద్మ ఎర్రిస్వామి మాట్లాడుతూ బలిజలకు ఎ సమస్యలు వచ్చినా తమ సంఘం తరపున సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బలిజసోదరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

-ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన



**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురంలో నరసింహామూర్తి (40) అనే వ్యక్తి ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. నాలుగు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడడంతో మృతదేహం కుళ్లి వాసన వస్తుండడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసుల దర్యాప్తులో మృతికి కారణాలు తెలియాల్సివుంది.

ఉరి వేసుకున్న నరసింహామూర్తి

# ముఖ్యమంత్రి జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం- ఎమ్మెల్యే



గడపగడపలో పాల్గొన్న ఎమ్మెల్యే



బుట్టలు అల్లుతున్న వారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**అమరాపురం, సెప్టెంబర్ 9ప్రభాతవార్త :** ముఖ్య మంత్రి జగన్‌మోహాన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మడకశిర ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలో వలస గ్రామంలో రెండవ రోజు గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ డా. నళిని, ఎంపిడిఓ మునిస్వామి,తహశీల్దార్ సురేష్‌కుమార్, ఎంపిపి కెంకెర ఈరన్న, వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, రంజీత్‌కుమార్‌లు పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ నాగవేణి జితేంద్ర అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింకి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు. అదే విధంగా ప్రజలు చెప్పిన సమస్యలను ఓర్పు సహనంతో విని తన వంతు కృషి చేస్తానని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు చిక్కన్న, ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదర్శి ఈరన్న, డీలర్ల సంఘం అధ్యక్షులు సుఖుమార్, డీలర్ మంజునాథ్, అగ్రహారం నాగరాజు, అగ్రిగోల్డ్ చైర్మన్ నాగేంద్రప్ప, దాసప్ప, నారాయణ, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, కెంచెప్ప తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక దూరవిద్యను సద్వినియోగం చేసుకోండి

**అమరాపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సార్వత్రిక విద్యాపీఠం ద్వారా 10, ఇంటర్‌మీడియట్ కోర్సులకు దూర విద్యను అభ్యసించడానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. 10వ తరగతి పెయిల్ అయి 14 సంవత్సరాలు నిండిన వారు అర్హులన్నారు. ఇంటర్ మీడియట్, పదో తరగతి పాస్ అయిన వారు దూర విద్య ద్వారా విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా ప్రవేశం నమోదు చేసుకునేందుకు ఆవకాశం కల్పించిందని.. ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతి, యువకులకు ఎంఈవో సూచించారు. వివరాల కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోను సంప్రదించాలని ఆయన కోరారు.

# పారిశుద్ధ్య కార్మికులచే స్ప్రే చేయిస్తున్న వైద్య సిబ్బంది

- బద్దలాపురంలో ఫ్రైడే.. డ్రైడే

**కనగానపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బద్దలాపురంగ్రామంలో శుక్రవారం డ్రైడే సందర్భంగా మలాథిన్ ద్రావణంతో ఇంటింటికీ వెళ్లి స్ప్రే చేయించారు. అలాగే పాచిపెట్టిన తొట్టెలను శుభ్రం చేయించారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. వర్షాకాలం ఇంటి వద్ద మురుగు లేకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసబ్ యూనిట్ ఆఫీసర్ జయరామ్ నాయక్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శి రఘురామిరెడ్డి, సర్పంచు చంద్రాయుడు, ఎంపిటిసి లడ్డు సురేష్, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# భరత్ చంద్రకు అభినందనలు తెలిపిన దండు శ్రీనివాసులు



భరత్ చంద్రాను అభినందిస్తున్న దండు శ్రీనివాసులు

**శిగనమల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** జపాన్‌లో జరిగినటువంటి ఏషియన్ గేమ్స్‌లో అనంతపురం జిల్లా వాసి బ్రాంజ్ మెడల్ సాధించినటువంటి భరత్ చంద్రాను శుక్రవారం కలిసి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. ఆయన వెంట వెన్నలకృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, బిసి సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురామ్, నారాయణస్వామి, దేరంగుల శంకరయ్య, జెడ్.భాస్కర్, సతీష్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-4మెయిన్స్‌కు ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ బిసి స్టడీ సర్కిల్‌లో ఎపిపిఎస్సీ ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-3, రెవెన్యూ సర్వీసెస్ గ్రూప్-4 (జూనియర్ అసిస్టెంట్ అండ్ కంప్యూటర్ ఆపరేటర్) మెయిన్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ కొరకు బిసి, యస్సీ, ఎస్టీ అభ్యర్థుళ నుంచి దరఖాస్తులు కోరడమైందని, కావున అభ్యర్థులు ఈ నెల 20లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఆదాయ, కులధృవీకరణ, ఆధార్, రెండుపాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, రూ.5స్టాంప్ అంటించిన ఒక స్వంత చిరునామాతో కవర్, 4 ప్రిలిమినరీ హాల్ టికెట్ జతపరచవలెనని బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు ఒకప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 08554-27557, 7799043773లో సంప్రదించాలన్నారు.

# రైతులు తమ పంటలను ఈకెవైసి సరిగా చేయించుకోవాలి

- వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బాల్‌రెడ్డి



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**గార్లదిన్నె, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ బాలిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి పి.సోమశేఖర్ మాట్లాడుతూ.. రైతులందరూ తప్పనిసరిగా ఇ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. పిఎం కిసాన్ ఇకెవైసి, ఆర్‌బికెలో ఎరువులు అందుబాటు, కొత్త పాస్‌పుస్తకం చేయించుకున్న రైతులు వైఎస్ఆర్ రైతు భరోసాలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఎపిఎంఐపి ఇంజినీర్ శైలజా రైతులకు డ్రిప్ రిజిస్ట్రేషన్ గురించి తెలిపారు. వెటర్నరీ డాక్టర్ రమేష్ వారి శాఖలో అమలయ్యే పథకాల గురించి తెలిపారు. డిడి ఫిషరీస్, మండల స్పెషల్ ఆఫీసర్ కె.శాంతి రైతులకు చేపల పెంపకం, ప్రభుత్వం అందించు పథకాల గురించి వివరించారు. ఈ వ్యవసాయ సలహా మండలి సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ కె.శాంతి వెటర్నరీ డా.రమేష్, ఎపిఎంఐపి ఇంజినీర్ శైలజ, ఎలక్ట్రికల్ ఎఇ శివప్రసాద్, ఎంపిఎఓ, ఎఇఓలు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్నా పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండండి ఎస్పీ పక్కీర్ప



డ్యాంను పరిశీలిస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

**గార్లదిన్నె, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** గార్లదిన్నె మండల మిడ్ పెన్నార్ రిజర్వాయర్‌ను శుక్రవారం జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి పరిశీలించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీటి మట్టం, పూర్తి సామర్థ్యం, ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద నీరు, దిగువకు గేట్లు ద్వారా వెళ్తున్న నీటి వివరాలపై నీటి పారుదల శాఖ సిబ్బందితో ఆరా తీశారు. రిజర్వాయర్ నుంచి గేట్లు ఎత్తడం వల్ల పెన్నా నది పరివాహకప్రాంతాల్లోని సమీప పలాల రైతులు, పశువులను అటువైపుగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీతోపాటు ఉరవకొండ యుపిఎస్ సిఐ హరినాథ్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ బదిలీల్లో 8 సంవత్సరాలు వర్తింప జేయాలి

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఉపాధ్యాయ బదిలీల్లో తప్పనిసరి బదిలీని 8 సంవత్సరాలు వర్తింప జేయాలని ఏపి జిఇఎఫ్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి, పిఆర్టియు ఏపి రాష్ట్ర అధ్యక్షులు ఎం.గిరి ప్రసాద్, పిఆర్‌టియు తిరుపతి జిల్లా అధ్యక్షులు విజయభాస్కర్, యువరాజరెడ్డిలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, మంత్రి బొత్స సత్యనారాయణ, ఏపిజిఈఎఫ్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలోకలిసి వినతిపత్రాలు అందజేశ్శారు. దీనికి వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# పిఎం యసశ్వి తప్పులు సరిదిద్దడానికి అవకాశం

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** భారత ప్రభుత్వం ప్రదానమంత్రి పిఎం యసశ్వి పథకం కింద 2022-23 విద్యా సంవత్సరంకు ప్రభుత్వ ఉన్నతపాఠవాలలో 9, 10వ విధ్యనభ్యసిస్తున్న వారికి 75వేలఉపకారవేతనం,ఇంటర్మిడియెట్ మొదటి,రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 1.25లక్షల ఉపకార వేతనం పొందడానికి ఈ టెస్ట్ రిజిస్ట్రేషన్‌తేదీలను పొడిగించింది. కావున విద్యార్థులతల్లిదండ్రులు గమనించి ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, సాధికారత అధికారి ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# ప్రతి విద్యార్థి నిర్బయంగా పదిమందిలో మాట్లాడటం ఎంతో అవసరం

- శ్రీవాణి పిజి కళాశాల ప్రిన్సిపాల్ వైవి. నాగరాణి




ముఖ్య అతిథులకు కానుకను అందజేస్తున్న ప్రిన్సిపాల్ వైవి.నాగరాణి

**అనంతపురం , సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో**

ప్రతి విద్యార్థి ఒక విషయాన్ని నిర్భయంగా పదిమందిలో మాట్లాడటం ఎంతో అవసరమని శ్రీవాణి పిజి కళాశాల ప్రిన్సిపాల్ వైవి.నాగరాణి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జెఎన్‌టియు కెమికల్ ఇంజినీరింగ్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా పబ్లిక్ స్పీక్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెఎన్‌టియు కెమికల్ ఇంజినీరింగ్ అసోషియేట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మాట్లాడుదూ.. రాష్ట్ర యన్ఎస్ఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా కెమికల్ ఇంజినీరింగ్ విభాగం జెఎన్‌టియు అనంతపురం పబ్లిక్ స్పీకింగ్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథి మాట్లాడుతూ.. ఒక కళ అయితే చక్కగా మాట్లాడటం, ఎప్పుడు ఎలా మాట్లాడాలి అన్నది తెలిసి ఉండాలని, అలా మాట్లాడగలిగిన వాళ్లు మాత్రమే ప్రతిదశలో నాయకులుగా రానిస్తారన్నారు. సెమినార్లు, వైవా, ఇంటర్వ్యూల లో చక్కగా మాట్లాడేవారకే ప్రాధాన్యత ఇస్తారని కాబట్టి వ్యక్తి గత అభివృద్ధి, వృత్తిలో అభివృద్ధి నలుగురి ముందు మాట్లాడే వారి సొంతం. ఇంకా వేదిక మీద భయం లేకుండా మాట్లాడాలంటే పాటించాల్సిన సూత్రాలను వివరంగా తెలియజేశ్శారు. ఈ సమావేశంలో మాథమాటిక్స్ విభాగం అసోషియేట్ ప్రొఫెసర్ యస్.లక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రతకై చట్టం తేవాలి

- ఈవా అధ్యక్షులు ఎస్.గైబువల్లి



ఓటును అభ్యర్థిస్తున్న ఎస్.గైబువల్లి

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో, పనిచేసే ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు కనీస వేతనం, సర్వీస్ రిజిస్ట్రర్, ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రత్యేక చట్టం తేవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈవా ఎడ్యుకేషన్ ఎంప్లాయిస్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పశ్చిమరాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎస్.గైబువల్లి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన పెనుకొండ పట్టణంలోని పాఠశాలల్లో, కళాశాలల్లో ఉపాధ్యాయ, అధ్యాపకులకు, ఎంఆర్ఓ, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఉండే సిబ్బందితో పలు ప్రభుత్వ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులను, పట్టభద్రుతలను కలిసి రాబోయే పశ్చిమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవా అనంతపురం జిల్లా అధ్యక్షులు మనోజ్‌కుమార్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు జగదీష్, ఈవా సభ్యులు మహేశ్వరి, ఇర్షాద్, జీలాన్, నరసింహా, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల రిజల్ట్

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సి అండ్ ఇంటర్మిడియెట్ పబ్లిక్ ఎగ్జామ్స్ రిజల్ట్ నేడు(శనివారం)విడుదల చేయనున్నట్లు ఎపిఓఎస్ఎస్ డైరెక్టర్ కెవి.శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రిజల్ట్ కోసం విద్యార్థులు ఎపిఓపెన్‌స్కూల్.ఎపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో ఉదయం 11 గంటలకు సందర్శించవచ్చని తెలిపారు.

# విద్యార్థులలో నాణ్యమైన విద్య కొరవడుతోంది

## - అంతర్జాతీయ అక్షరాశ్యత దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న ఏటిఎల్



సమావేశానికి హాజరైన సంఘసభ్యులు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** నేటి సమాజంలో విద్యార్థులలో నాణ్యమైన విద్య కొరవడుతోందని ఆర్డీటి ఏటిఎల్ రంగాస్వామింగద పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఆర్డీటి ఫీల్డ్ కార్యాలయంలో అంతర్జాతీయ అక్షరాశ్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బత్తలపల్లి, తాడిమర్రి మండలాలకు చెందిన 135మంది సంఘసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తరగతిని బట్టి చదువు రావడంలేదని, చాలామందికి చదవడం, రాయడం రావడం లేదన్నారు. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతులు విద్యార్థులకు ఎంతో ముఖ్యమైనవని, ఆ మధ్య కాలంలోనే మంచి పునాధి పడాలన్నారు. విద్యలో రాణించి ముందుకు వెళ్లినపుడే గౌరవం లబిస్తుందన్నారు. కొన్ని చోట్ల ఇప్పటికి ఆడపిల్లల చదువు పట్ల వివక్షత చూపుతున్నారన్నారు. ఆర్డీటి సంస్థ చదువు రాని, బడి మానిన పిల్లల చదువుపట్ల ప్రత్యేక చొరవ చూపి వారిని చదువుకు దగ్గర చేస్తోందన్నారు. ఆర్డీటి సంస్థ ఇచ్చిన ప్రోత్సాహంతో ఎంతో మంది ఉన్నత చదువులు చదివి మంచి వేతనం తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం సైతం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. విద్యార్థులలో పోటీ మనస్తత్వం పెరగాలన్నారు. అందరికి చదువు, అందరిదీ బాధ్యత, లక్షల కన్నా చదువు మిన్నా, చదువుకున్న వ్యక్తి దేశానికో శక్తి అనే నినాదంతో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సదానంద, వెంకటమ్మ, కదిరమ్మ, కాశెప్ప, వెంకటకృష్ణ, సిఓలు లక్ష్మినారాయణ, తిమ్మరాజు, శివాజి, వెంకటేశులు, శ్రీరాములు, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో కళ్లపై శ్రద్ధ వహించండి



వృద్దులకు కంటిపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** మనిషికి అత్యంత ప్రాధాన్యమైనవి కళ్లని, కళ్లపట్ల వృద్ధాప్యంలో మరింత శ్రద్ధ వహించాలని కంటివైద్య నిపుణులు డాక్టర్ ఉరుకుందప్ప సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీ కమ్యూనిటి హాలులో కంటి వెలుగు కార్యక్రమం కింద వృద్దులకు కంటిపరీక్షలు నిర్వహించారు. 47మంది అవ్వ, తాతలను పరిక్షించగా వారిలో 8మందికి కాంటరాక్ట్ ఆపరేషన్లు, మిగిలిన వారికి కళ్ల అద్దాలు అవసరమని గుర్తించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో మనిషికి కళ్ల అవసరం ఎక్కువని, కంటిని రక్షించుకోవాలని సూచించారు. కంటి ఆరోగ్యానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ఏఎన్ఎంలు కవిత, శ్రీలత, పిహెచ్సి పర్యవేక్షక సిబ్బంది చంద్రశేఖర్‌రెడ్డి, ఆశావర్కరు సాయిలలలు పాల్గొన్నారు.

# ఆర్బీకేలలో పురుగుమందులు అందించండి

## - అధికారులను కోరిన రైతులు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని ఆర్బీకేల ద్వారా



రైతులకు సలహాలు అందజేస్తున్న ఏఓ ఓబిరెడ్డి

పంటలకు అవస రమైన పురుగు మందులను అందించాలని రైతులు వ్యవ సాయ అధికారులను కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఆర్బీకేలో మండలస్థాయి వ్యవసాయ సలహ మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను రైతులు అన్ని పంటలకు అవసరమైన నాణ్యమైన పురుగు మందులను ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా అందిస్తే మరింతగా వ్యవ సాయం అందుబాటులోకి వస్తుందని కోరగా ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఏఓ ఓబిరెడ్డి తెలిపారు. అనంతరం పంటల నమోదు, పిఎం కిసాన్‌కు ఈ కేవైసి చేయించుకోవడం, ప్రకృతి వ్యవసాయం వలన కలిగే లాభాలు, డ్రిప్, స్పింక్లర్ల కొరకు రైతులను నమోదు చేసుకోవడం, పట్టు సాగు వలన కలిగే లాభాలు, ప్రభుత్వ ప్రోత్సహాలు, రైతులకు అవసరమైన యంత్రపరికరాల వినియోగం, వాటి లభ్యత గురించి, బోరుబావులకు రైతులు అడిగిన వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం లాంటి విషయాలను ఆయా శాఖల అధికారులు రైతులక వివరించారు. ఈ సమావేశంలో సెరికల్చర్ అధికారి దామోదర్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ శివయ్య, ఏఈఓ జగదీష్, ఆర్బీకే సిబ్బంది, వ్యవసాయ సలహ మండలి సభ్యులు, ఎన్‌పిఎం సిబ్బంది, ఆత్మా బిటిఎం ప్రతిభ, రైతులు పాల్గొన్నారు.

# తేదేపా ఆధ్వర్యంలో ఒక రోజు అన్న క్యాంటీన్

**మడకశిర సెప్టెంబర్ 09 ప్రభాతవార్త;** వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను తొలగించడంతో కొంత మంది తేదేపా నాయకులు చొరవ తీసుకొని స్వయంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి గత కొన్ని నెలలుగా పేదలకు ఉచిత భోజనం అందిస్తున్నారని అది సహించలేని వైకాపా నాయకులు అన్న క్యాంటీన్లను ధ్వంసం చేస్తూ అన్నం పెడుతున్న తేదేపా నాయకులపైనే కేసులు పెడుతున్నారని ఈ దురాగతాన్ని నిరసిస్తూ మడకశిర నియోజకవర్గ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద (ఒక్కరోజు అన్నదానం) అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు ఎల్లోటి ఆదినారాయణ, అశ్వత్తామప్ప, రాజగోపాల్, కృష్ణప్ప, ఈశ్వర్‌సాగర్, మాజీ మండల కన్వీనర్ రామాంజినేయులు, ప్రకాష్, క్రిష్టప్ప, రమేష్, శ్రీనివాసులు, ఈశ్వర్‌సాగర్, సుధాకర్,శంకర్, బాలు,అజయ్, గోపాల్ తదితర తేదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



అన్నం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఈరణ్ణ

# మున్సిపల్ ఆఫీసు వద్ద పారిశుద్ధ్య కార్మికులు నిరసన



నిరసన తెలియజేస్తున్న కార్మికులు

**ధర్మవరం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** ధర్మవరం మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం, ఇంజనీరింగ్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన తెలియజేశ్వారు. ఈసందర్భంగా జెవి రమణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, సంఘం అధ్యక్ష కార్యదర్శిలు ఎం.బాబు, చెన్నకేశవులు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయం వద్ద రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల కు సంబంధించి హెల్త్ అలవెన్స్ ప్రభుత్వం, ఇవ్వడం జరిగిందని, వాటికి సంబంధించి జీవో కాపీలు రాష్ట్ర కమిటీకి అందజేయడం లేదని, అంతేకాకుండా, ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ వర్తింపజేయాలని ముఖ్య మంత్రి హామీ ఇచ్చినట్లు కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులను పెంచాలని, చెత్త తీసుకుని వెళ్లే ఆటో కార్మికులకు జీవో నెంబర్ ఏడు ప్రకారం 18,500 వేతనం ఇవ్వాలని, పట్టణ జనాభా ప్రాతిపదికన కార్మిక సంఖ్యను పెంచాలని, ఇంజనీరింగ్ కార్మికులకు వివిధ కేటగిరిలను బట్టి వేతనాలు మంజూరు చేయాలని, రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, జీఓఆర్‌టి నెంబర్ 30 ప్రకారం కార్మిక శాఖ సిఫార్సులు ప్రకారం వేతనాలు చెల్లించాలని, జీఓ ఎంఎస్25, జీవో ఎంఎస్ 60ని అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేశ్వారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లన్న, సలహాదారులు వెంకటేష్, కమిటీ సభ్యులు ప్రసాద్, రమేష్, ముకుంద, ముత్యాలమ్మ, సూర్యనారాయణ, నారాయణస్వామి, నరసమ్మ, శ్రీనివాసులు, దుర్గమ్మ, పోకిరి వెంకటేష్ కోశాధికారి ఓబులేసు కార్మికులు పాల్గొన్నారు.

# హోటళ్లు, రెస్టారెంట్లపై ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు ఆకస్మిక తనిఖీ



హోటళ్లలో నిల్వ ఉంచిన పదార్థాలను పరిశీలిస్తున్న అధికారులు



పాడైన వాటిని పారవేయిస్తున్న అధికారులు

## - జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ రామచంద్ర

**ధర్మవరం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లపై శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆదేశాల మేరకు జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ రామచంద్ర ఆకస్మిక దాడులను నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిషేదిత పదార్థాలను వారు గుర్తించి జరిమానాలను నోటీసులను జారీ చేశారు. అదే విధంగా మటన్, చికెన్, కలర్ తదితర నిషేధిత పదార్థాలను కూడా వారు గుర్తించి, హెచ్చరికలతోపాటు నోటీసులను జారీ చేశారు. అనంతరం ఫుడ్ ఇన్స్‌పెక్టర్ రామచంద్ర మాట్లాడుతూ.. నిషేదిత పదార్థాలను మొదటిసారి వాడితే జరిమానాతో వదిలివేస్తామని, తిరిగి పదేపదే ఇలా జరిగితే హోటల్‌ను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. తనిఖీలలో నాలుగైదు రోజులుగా నిల్వ ఉంచి, వాడుతున్న వాటిని చూసి ఆశ్చర్యపోయారు. ప్రజల ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా, ధనార్జనే ధ్యేయంగా చేయడం, చట్టపరంగా నేరమని తెలిపారు. పట్టణంలో హోటళ్లు, రెస్టారెంట్లను ఏర్పాటు చేసుకోవాలంటే అనంతపురం ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇచ్చే లైసెన్సులతోపాటు మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్ కూడా తప్పక ఉండాలని తెలియజేశారు. నిర్లక్ష్యంగా ఉంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే, చట్టపరంగా శిక్షలు కూడా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహబూబ్ బాషా, శానిటరీ కార్యదర్శి ఉదయ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాద్యతతో విధులు నిర్వహించాలి

## - ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయాలి

## - సచివాలయ సిబ్బందితో జడ్పిసిఇఓ భాస్కర్‌రెడ్డి



మాట్లాడుతున్న జడ్పి సిఈఓ భాస్కర్‌రెడ్డి

**రామగిరి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** సచివాలయ సిబ్బంది విధులపట్ల భాద్యతగా వ్యవహారించాలని జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం స్తానిక రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో డీఎల్‌డిఓ శివారెడ్డి, సచివాలయ సిబ్బంది, కార్యదర్శిలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పి సిఇఓ ఆకస్మికంగా హాజరై పలు అంశాలపై చర్చించారు. వాలెంటీర్లతో ప్రతి వారం కార్యదర్శిలు సమావేశం నిర్వహించాలన్నారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా డ్రస్ కోడ్ పాటించాలని, సమయానికి తప్పనిసరిగా హాజరు కావాలని వారి విధులు సక్రమంగా నిర్వర్తించకుంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయ సిబ్బందితో పనులు చేయాల్సిన బాధ్యత కార్యదర్శిలదేనని వారి పనితీరుపై మాట్లాడారు. అదేవిధంగా పోలేపల్లి, రామగిరి గ్రామలలో చెత్తసంపదకేంద్రాను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ఎంపిపి సుజాత, ఆదిరెడ్డి, ఎంపిడిఓ ఆజాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# కెంకెర చెరువును పరిశీలించిన తహాశీల్దారు



చెరువును పరిశీలిస్తున్న తహాశీల్దారు, డిఇ

**అగళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కెంకర చెరువు ఇటీవల కురిసిన వర్షానికి నిండి మరువ పారడంతో సదరు చెరువును తహాశీల్దారు జీలాని, ఇరిగేషన్ డిఇ వెంకటరమణ, ఎఇ వీఆర్ఓ రాజకుమారి, రెవెన్యూసిబ్బంది పరిశీలించారు. చెరువు గట్టుకు ఏమైనా ఇబ్బందిగా ఉందా, నీరు ఎక్కడైనా లీకు అవుతోందా అన్న విషయాన్ని పరిశీలించారు.

# గర్బిణిలకు ఆర్డిటి అన్నదానం



సమావేశంలో మాట్లాడుతున్న డా.శివానంద

**అగళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** ప్రతి శుక్రవారం గర్భిణీలకు ప్రత్యేకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి గర్భిణీల బరువు, వారి పౌష్టికాహారం, టాబ్లెట్ల గురించి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సలహాలు సూచనలు ఇచ్చినట్లు డా. శివానంద్ తెలిపారు. ఆర్డిటి స్వచ్ఛంద సంస్త వారు గర్భిణీలకు శుక్రవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి నర్సులు లక్ష్మిదేవి, రెడ్డమ్మ, ఆర్డిటి హెల్త్ ఆర్గనైజర్ గీత తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె కాలనికి కోతలు లేకుండా జీతాలు ఇవ్వాలి



మున్సిపల్‌చైర్మన్, కమీషనర్‌లకు వినతిపత్రం సమర్పిస్తున్న కార్మికులు దృశ్యం

**పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :** నగర పంచాయతీ కార్మికులు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు జులై నెలలో 5 రోజుల పాటు చేసిన సమ్మె కాలానికి కోతలు పెట్టకుండా పూర్తీ వేతనం ఇవ్వాలని జిల్లా మున్సిపల్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ సిఐటియు యూనియన్ నాయకులు కమీషనర్ వెంకటరామిరెడ్డి, ఛైర్మన్ తుంగ ఓబుళపతిలకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ, నగర పంచాయతీలో పని చేస్తున్న రెగ్యులర్ పారిశుధ్య ఒప్పంద ఇంజనీరింగ్ ఎన్‌ఎంఆర్ కార్మికులు ఐదురోజుల పాటు సమ్మెలో పాల్గొన్న సంగతి తెలిసిందేనన్నారు. ప్రభుతవనం 22 అంశాలపై చర్చ అనంతరం సమ్మెవిరమించడం జరిగిందన్నారు. ఐదు రోజుల కాలంలో పేరుకు పోయిన చెత్తాచెదారం కార్మికులు తొలగించారన్నారు. సమ్మెకాలనికి వేతనాలలో కోత లేకుండా మంజూరు చేయాలని అధికారులను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గౌస్‌లాజం, యూనియన్ నాయకులు నాగార్జున, గోవిందు, పెద్దన్న, నరసింహులు, రామయ్య, వెంకటేష్, రమేష్, సాయి, నాగేంద్ర, కార్మికులు పాల్గొన్నారు.

# డిగ్రీ 6వ సెమిష్టర్ ఫలితాలలో మంగళకర విద్యార్థుల ప్రతిభ

**పుట్టపర్తి, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :** శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ డిగ్రీ 6వ సెమిష్టర్ ఫలితాలయందు మండల పరిధిలోని జగరాజుపల్లిలో ఉన్న మంగళకర కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ కళాశాల విద్యార్థులు బికాం కంప్యూటర్స్ నందు 90%, బిబిఎలో 100%, బిఎస్‌సిలో 80% తో ఉత్తీర్ణ సాధించినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రమేష్‌బాబు తెలిపారు. అలాగే బిజెడ్‌సిలో టాపర్‌గా బి.శోభారాణి, ఎంఎస్‌సిఎస్‌లో పి.నాగప్రభు, బిబిఎలో డి.ఆంబ్రిన్‌లు టాపర్‌గా నిలిచినట్లు ఆయన తెలియజేశారు. ఈసందర్భంగా మంగళకర విద్యాసంస్థల కరస్పాండెంట్ సురేష్‌కుమార్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.జయచంద్ర రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, అద్యాపకులు, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ, మంగళకర విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించడంతో ఈ ఫలితాలు సాధించామన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ పరీక్షల ఫలితాల్లో వరుసగా విజయాలు సాదించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# వైకాపా ఆగడాలను అడ్డుకొని తీరుతాం

## - పేదల ఆకలి తీర్చడానికే అన్నక్యాంటీన్‌ల ప్రారంభం

## - మాజీ మంత్రి పల్లె



అన్నా క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**బుక్కపట్నం, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా చేస్తున్న ఆగడాలను అడ్డుకొని తీరుతామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బుక్కపట్నంలో అన్నక్యాంటీన్‌ను ప్రారంభించిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, పేదల ఆకలి తీర్చాలన్న సదుద్దేశ్యంతోనే తెలుగుదేశం పార్టీ అన్న క్యాంటీన్‌లను ప్రారంబిస్తున్నట్లు తెలియజేశారు. పేదలు, కూలీలు ఉచితంగా భోజనం చేసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసిపి అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను మూసి వేస్తూ జగన్మోహన్ రెడ్డి పేదల కడుపుకోత మిగిల్చారన్నారు. తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అని, నియోజకవర్గ వ్యాప్తంగా అన్న క్యాటీన్లను ఏర్పాటు చేసి తీరుతామన్నారు. క్యాంటీన్ల నిర్వహణకు వైసిపి నాయకులు అవరోధాలు, అడ్డంకులు కల్పిస్తే ఉద్యమించి తీరుతామని, వైకాపా ఆగడాలకు ప్రజలే తగిన బుద్ది చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ప్రదాన కార్యదర్శి సోమకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ చింతామణి రెడ్డి, సయ్యద్, సాదిక్‌వలి, నియోజకవర్గ రైతు సంఘం ఉపాధ్యక్షులు సామకోటి ఈశ్వర్, వాల్మీకి కడ్డిల గంగాధర్,ఆదినారాయణ, ఎస్‌సి సెల్ అధ్యక్షురాలు యశోద రాయుడు, తెలుగు యూత్ ఉపాధ్యక్షులు బుల్లె సుధీర్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు యల్లమ్మ, శేఖర్, సుధాకర్,సాయి ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పంట పెట్టిన ప్రతి రైతుకు పంట నమోదు చేయాలి

బుక్కపట్నం రూరల్,సెప్టెంబర్ 09, ప్రభాతవార్త



వ్యవసాయ శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

పంట పెట్టిన ప్రతి రైతుకు ఈ నెల 15వ తేది లోపు పంట నమోదు ప్రక్రియను పూర్తీ చేయాలని మండల అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ కె.వి.చౌదరి సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన బుక్కపట్నంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం నందు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో అగ్రీ అడ్వైజరీ బోర్డు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ కె.వి.చౌదరి మాట్లాడుతూ, పిఎం కిసాన్‌కు రైతులతో ఈ కెవైసి తప్పనిసరిగా చేయించాలన్నారు. మండల వ్యవసాయాధికారి సతీస్‌బాబు మాట్లాడుతూ, కష్టం హైరింగ్ ద్వారా ఇచ్చే ట్రాక్టర్లు మరియు పరికరాలకు ఈ నెలలోపు గ్రూపుతరఫున బ్యాంకులో నగదు జమ చేయించాలని ఆర్‌బికె సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సతీస్‌బాబు, ట్రాన్స్‌కో ఎఇ నారాయణ స్వామి నాయక్, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ కె.వి.చౌదరి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, గ్రామ ఛైర్మన్ ఆదినారాయణ, మండల బోర్డు మెంబర్ పోతిరెడ్డి, ఎఇఓలు,ఆర్.బి.కె. సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

## ఎలక్ట్రికల్ డీఈఈ నాగేంద్ర

**ధర్మవరం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** పట్టణంలోని కొత్తపేట రామ్ నగర్‌లో గల 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రంలో శనివారం మరమ్మత్తులు ఉన్న కారణంగా ధర్మవరం ఉదయం 9:30 నుంచి 12:30 గంటలవరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని డిఈఈ నాగేంద్ర, ఏఈఈ నాగభూషణం, కొండారెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. కావున పట్టణ ప్రజలు గమనించి సహకరించాలని వారు కోరారు.

# శిశు విద్యా వాల్మీకి వినాయకులకు మాజీ ఎమ్మెల్సీ ప్రత్యేకపూజలు

మడకశిర సెప్టెంబర్ 09 ప్రభాతవార్త



శిశువిద్యా వినాయకునికి పూజలు చేయిస్తున్న మాజీ ఎమ్మెల్సీగుండుమల

పట్టణంలోని బండమీద కొలువుదీరిన శ్రీశిశువిద్యా వినాయకునికి మరియు వాల్మీకి సర్కిల్‌లో కొలువుదీరిన వాల్మీకి వినాయకునికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గురువారం రాత్రి ప్రత్యేక పూజలు చేయించారు. ప్రత్యేక పూజలు అనంతరం మాజీ



వాల్మీకి వినాయకునికి పూజలు చేయిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

ఎమ్మెల్సీకు తీర్థప్రసాధాలను అందించి ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు బేగార్లపల్లి రవి,గణపతి, తెలుగు యువత నాయకులు తిమ్మరాజు రాయల్, రమేష్, ఈశ్వర్, చంద్ర, భక్తర్, వెంకటరాజు,మనోహార్ తదితర తేదేపా నాయకులు,భక్తులు మరియు ఆలయకమిటీ సభ్యులు ఓబులేశు, కుల్లాయప్ప, మాధవరాజు, రవీంద్రప్ప, నడిపన్న, కిష్టప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భోగస్ చేనేత కార్డులపై జాగ్రత్త వహించండి

**పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని ధర్మవరం నందు కొంత మంది వ్యక్తులు భోగస్ చేనేత గుర్తింపు కార్డులు తయారు చేసి చేనేత కార్మికులకు అందిస్తూ వారి నుండి కొంత మొత్తాలను దండుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వాటిపట్ల జాగ్రత్త వహించాలని జిల్లా చేనేత జౌళిశాఖ అధికారి ఆర్.రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ప్రస్తుతం ఎలాంటి కార్డులు మంజూరు చేయడం లేదని, ఈ నేపథ్యంలో అలా ఎవరైనా డబ్బులు తీసుకొని గుర్తింపు కార్డులు అందిచి చేనేత కార్మికులను మభ్యపెడుతున్నట్లు తెలిస్తే సదరు వ్యక్తు గురించి సమాచారం అందించాలని, వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# పోటీతో ఆలస్యమైన నిమజ్జనం

నిమజ్జనం నిర్వహిస్తున్న దృశ్యం



**హిందూపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం గురువారం ప్రారంభించారు. విగ్రహాల నిమజ్జనం చివరిలో బాపూజీనగర్, ముక్కడిపేటకు చెందిన వినాయక విగ్రహాల నిమజ్జనంలో పోటీతో నిమజ్జన కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ముగిసింది. రెండు విగ్రహాలకు సంబంధించి మీరు ముందు చేయాలంటే మీరు ముందు చేయాలంటూ పోటీపడడంతో పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టారు. అనంతరం చర్చల ద్వారా రెండు విగ్రహాలను ఒకేసారి నిమజ్జనం చేసేందుకు నిర్ణయించగా ముక్కడిపేటకు చెందిన విగ్రహం నిమజ్జనం చేయగా బాపూజీ విగ్రహాన్ని అలాగే వుంచారు. దీంతో మరోమారు ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని నిమజ్జనాన్ని ముగించారు.

# శ్రీఅనంతపద్మనాభస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

**హిందూపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



పుష్పాలంకరణలో అనంతపద్మనాభస్వామి

పట్టణంలోని నానెప్పనగర్‌లో ఎలసిన శ్రీఅనంతపద్మనాభస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి తొలుత పంచామృతాభిషేకాలు, ఉయ్యాలోత్సవంతో పాటు తదితర పూజలు నిర్వహించారు. రాజ్యలక్ష్మిమోహన్ ఆధ్వర్యంలో స్వామివారికి పుష్పాలంకరణ నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొన్నారు.

# బాలుడు కుటుంబసభ్యులకు అప్పగింత



చిన్నారిని తల్లికి అప్పగిస్తున్న ఉదయ్

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

వినాయక నిమజ్జనం సందర్భంగా గురువారం నానెప్పనగర్ సమీపంలో ఓ బాలుడు తప్పిపోయాడు. తప్పిపోయిన బాలున్ని శుక్రవారం లైఫ్‌వరల్డ్ చారిటబుల్‌ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్ తల్లిదండ్రులకు అప్పగించారు. లక్ష్మీపురం నివాసి బాబా దంపతుల కుమారుడు నిమజ్జనంలో తప్పిపోగా ఉదయ్ అతన్ని తన వద్ద వుంచుకుని పోలీసుల సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు.

